క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

మాచవరం: మండలంలోని పిల్లుట్ల గ్రామ హైస్కూల్‌లో ఉన్నం చారిటబుల్ ట్రస్టు , ఉన్నం హాస్పిటల్ (పిడుగురాళ్ల) ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ ఉన్నం నాగమల్లేశ్వర రావు, డాక్టర్ అశోక్ కుమార్ (ఆర్థో), ఉన్నం దీపిక, పి.అఖిల (స్త్రీ వైద్య నిపుణులు), జె.పవన్‌కుమార్ (పిడియాట్రిక్), సాయి నివేద్ (జనరల్ మెడిసిన్) వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట

దుర్గి: మండల పరిధిలోని జంగమహేశ్వరపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలేరమ్మ, ఆంజనేయ స్వామి, పోతురాజు స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రమా దంపతులు హాజరయ్యారు. ఆలయ ప్రతిష్టా కార్యవర్గ సభ్యులు వైస్ ఎంపీపీ ఊరిబండి యేగయ్య నాయకులు ఊరిబండి మన్నయ్య, సర్పంచ్ అంజయ్య, రమేష్ తదితరులున్నారు.

వెంకట నారాయణకు డాక్టరేట్

మాచర్ల రూరల్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వెండి వెంకట నారాయణ విద్యా విభాగంలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పట్టాను సాధించినట్లు నారాయణ తెలిపారు. ది ఎమోషనల్ మెచ్యూరిటీ లెవల్స్ ఆఫ్ ప్ర స్టేషన్ ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ ఎనాలసిస్ అంశం పై డాక్టర్ సి గ్రేస్ ఇందిరా పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఆచార్య నాగార్జున యూనివర్శిటీ విశ్వవిద్యాలయం వారు పీహెచ్‌డీ డిగ్రీని అందజేసినట్లు పేర్కొన్నారు.

విగ్రహ ప్రతిష్టకు స్థల పరిశీలన

పిడుగురాళ్ల: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగజ్జీవన్‌రావ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించి స్థలాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహాయ, సహకారాలు అందించటం ఎంతో అభినందనీయమన్నారు.విగ్రహానికి కూడా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేస్తామని ఆయన తెలియజేశారు. పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, వైఎస్సార్ సీపీ నాయకలు చల్లగండ్ల సంతోషరావు, కౌన్సిలర్లు పసుపులేటి ఆనందబాబు, సుందరరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు చల్లగుండ్ల స్వామి, మందా జాషువా పలువురు ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులను వినియోగించండి

మాచర్ల రూరల్: మిరపసాగులో రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా సేంద్రియ ఎరువులు వినియోగించాలని ఉద్యానవన శాఖాధికారి ఎన్ సురేష్ కోరారు. శనివారం మండలంలోని రాయవరం, కంభంపాడు గ్రామాలలో నర్సరీలలోని మిర్చి నారును పరిశీలించి మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలతో మొక్కలను రైతులకు అందించాలని, సేంద్రియ ఎరువుల పై అవగాహన కల్పించాలన్నారు. అలసంద, పిల్లిపిసర, జనుము, గడ్డి, పచ్చరొట్టె పైర్లు పొలంలో వేసి వాటిని పూత దశలో రొటో వేటర్‌తో కలియదున్నాలన్నారు. సేంద్రియ ఎరువులు పశువుల ఎరువు, వేప పిండి వినియోగించాలన్నారు.

వైభవంగా దేవాలయాల ప్రతిష్ట

మాచవరం: మండలంలోని వేమవరం గ్రామంలో గ్రామ దేవతగా పేరొందిన ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్ల నూతన దేవస్థాన శిఖర కలశ ప్రతిష్ట, సీతారామచంద్ర స్వామి దేవాలయ పునః ప్రతిష్టా, ధ్వజస్థంభ మహోత్సవ కార్యక్రమాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ జంగా కృష్ణమూర్తి హాజరయ్యారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్ల, విప్పర్లపల్లి, నల్లగార్లపాడు, తుంగపాడు, వీరవట్నం, మునమాక గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. స్థానిక సుబ్బారెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన పోషక పదార్థాలు తయారు చేసుకునే విధానాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో మహిళ సంరక్షణ కార్యదర్శి అనంతలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు విజ్ఞేశ్వరి, నాగమల్లేశ్వరి, లక్ష్మి, కళావతి, అంజమ్మ, విజయలక్ష్మి, ఆయాలు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో ఆడిట్

మాచర్ల: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ఉమ్మడి జిల్లాల డీఎంహెచ్‌ఓ ఆడిట్ బృందం శనివారం ఆడిట్ కార్యక్రమాన్ని ఆసుపత్రిలో నిర్వహించారు. 2023కి సంబంధించిన లావాదేవీలు, ప్రభుత్వాసుపత్రిలో నిర్వహణ తదితర అంశాల పై ఆడిట్‌ను నిర్వహించారు.

మోటార్ల దొంగలు అరెస్ట్

బొల్లాపల్లి : బండ్లమోటు పోలీస్ స్టేషన్‌లో శనివారం వినుకొండ రూరల్ సీఐ యు. సుధాకర్, ఎస్సై జి. రవికృష్ణ మోటర్ల చోరీపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. దురలవాట్లకు బానిసైనా ముగ్గురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీలకు పాల్పడ్డారు. మండలంలోని పలుకూరుకు చెందిన సంపతి వెంకట యోగయ్య, పల్లెబోయిన చిన్న వెంకటేశ్వర్లు, షేక్ లాల్ హుస్సేన్‌లు ముగ్గురు వ్యక్తులు తమ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో రైతులకు సంబంధించి నీటి మోటర్లను చోరీ చేశారు.


రెంటచింతలలో రాజన్నకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కామేపల్లి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


విజయపురిసౌత్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


కారెంపూడిలో మహానేత వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు


కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ చిన్న, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి

పేదల కోసం రాజన్న పరితపించారు

- జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు ఘన నివాళి
- వాడవాడలా వైఎస్సార్ సంక్షేమ పథకాలు స్మరించుకున్న అభిమానులు
- విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు


ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న పీఆర్కే

మాచర్ల: పేద ప్రజల కోసం పరితపించి, అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక నాయకుడు మహానేత, డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ముందుగా వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ విప్ పీఆర్కే ఆధ్వర్యంలో వందలాది మంది వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా భారీగా ర్యాలీ చేపట్టారు. మొదటగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పీఆర్కే ఘనంగా నివాళులర్పించారు. ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాయమాటలతో మోసంచేశారని, 2014 నుంచి 2019 వరకు ఏ వర్గానికీ మేలు చేయలేదన్నారు. అంతకుముందు పీఆర్కే, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, రాష్ట్ర బ్యూటీషన్ డైరెక్టర్ ఉప్పలపాటి జాని, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, రాష్ట్ర లెదర్ పార్కు డైరెక్టర్ బూదాల మరియమ్మ, ఎంపీపీ బూడిద శ్రీను, పలువురు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్‌లు పోలా శ్రీను, షేక్ కరిముల్లా, సిద్దయ్య, దస్తగిరి, నరసింహారావు, అనంతరావమ్మ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జూలకంటి వీరారెడ్డి, నల్ల వెంకటరెడ్డి, హైట్ వీరారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మారం వాసు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, కంభంపాటి అనిల్‌కుమార్, మండాది కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రింగు రోడ్డు సెంటర్‌లో

సాగర్ శ్రీశైలం రింగు రోడ్డు సెంటర్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, బీసీ సంఘ నాయకులు చల్లా కాశయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ నేతలు తేరాల కొండ, కౌన్సిలర్ యర్రాకుల సిద్దయ్య, మందా సంతోష్, నాయకులు శ్రీకాంత్, బాలమ్మ, ప్రసాద్, ఇసుక వెంకటేశ్వర్లులు ఉన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వాసుపత్రిలో

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పలు వార్డులలో రోగులతో పరామర్శించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏడుకొండలు, మెంబర్లు జూలకంటి వీరారెడ్డి, లక్ష్మి, వైద్యులు జయప్రకాష్, విజయలక్ష్మి, దినేష్ వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

చక్రధర్ డిగ్రీ కళాశాలలో..

మహానేత డాక్టర్ వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ముఖ్య మంత్రిగా ఉన్న సేవలను పలువురు కొనియాడారు.

పిడుగురాళ్ల రూరల్‌లో...

పిడుగురాళ్లరూరల్: బడుగు, బలహీన వర్గాలకు గూడు నిచ్చి వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాటికొండ చిన్న ఆంజనేయులు రెడ్డి అన్నారు. పందిటివారిపాలెం గ్రామంలో మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని నిర్వహించారు. దీనిలో భాగంగా రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని గుత్తికొండ గ్రామంలో వర్ధంతిని నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కామేపల్లి గ్రామంలో బొడ్డురాయి సెంటర్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మాచవరం మండలంలో...

మాచవరం: మారుమూల గ్రామాల అభివృద్ధి, ప్రజాసంక్షేమం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పించడమే మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘనమైన నివాళి అని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మాచవరం మండపాల సెంటర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ పథకంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు నిర్మించారని, విద్యా, ఆరోగ్య, వ్యవసాయ, సంక్షేమ రంగాల్లో తనదైన ముద్ర వేసుకొని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ప్రజానేతగా నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, వైఎస్ ఎంపీపీ నన్నే షైదా, ఎంపీడీఓ వరప్రసాద్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, యూత్ కన్వీనర్ మద్దు ప్రసాద్, సర్పంచులు నరేష్, అల్లాభక్షు, కొండలు, మండల నాయకులు మహ్మద్ జానీ, గురవయ్య, కోటయ్య, అనిల్, సురేష్, పుల్లారెడ్డి, రామిరెడ్డి, చిన అంజి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గిలో...

దుర్గి: మండల పరిధిలోని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని శనివారం ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. దాతలు కందుకూరి ప్రేమారావు, నాసరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు దాసు, మాదాసు వెంకటేశ్వర్లు కుమారుడు వాసు సంయుక్తంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, ఎంపీపీలు ఏసూరి సాయిశంకర్, బూడిద శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కందుకూరి రత్నరాజు, జక్కా రమేష్, మాదాసు వాసు, కోటా వాసు, ఎంపీటీసీలు బొంతా కృష్ణ, రామిశెట్టి బాబురావు, కొల్లి హనుమయ్య, రవి, మాదాసు సీతారామయ్య, వేముల వెంకటేశ్వర్లు, లింగా గురవయ్య, బీర్నిడి దానయ్య, శ్రీరామ్మూర్తి, కోట శివ, సీమోను, మాదాసు వెంకయ్య, సాంబశివరావు పలువురు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన దుర్గి, అన్ని గ్రామాలలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించారు. శనివారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పీఆర్కే పాల్గొని నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఏర్పాటు చేసిన పులిహోర కార్యక్రమాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంది, ఎంపీపీ ఏసూరి సాయి శంకర్, చల్లా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కటకం రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, కటకం గోపాల్, చలవాది సత్యనారాయణ, గూడా రామకృష్ణ, రాయపాటి మాణిక్యం, నాలి రామయ్య, జక్కా రమేష్, శెట్టిపల్లి కోటేశ్వరరావు, బిక్షమయ్య, కొల్లి హనుమయ్య, తోట మూర్తి, కపలవాయి శ్రీను, శాంత రమేష్, తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి అనంతరామయ్య, తోటకూర వేంకటేశ్వర్లు, జంగా కొండలు, రామకృష్ణ తదితరులున్నారు.

మరోమారు అండగా ఉందాం

మాచర్ల రూరల్: వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అందించటమే కాకుండా వరికపూడిసెల ప్రాజెక్టును ముందుకు నడిపించటంలో మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సేవలను మరువలేమని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన నూతన వైఎస్సార్ విగ్రహాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి మరుమాముల శ్రీనివాసశర్మ, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి తదితరులున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం....

గురజాల: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. నగర పంచాయతి వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అదే విధంగా జీబీసీ కాలనీలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలోణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగులుమీరా, షేక్ పీర్ అహ్మద్,ఎం శేషిరెడ్డి, తదితరులున్నారు.

గామాలపాడులో...

దాచేపల్లి : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనిషి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గామాలపాడు శనివారం జరిగిన వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహంకు పూలదండలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జంగా మాట్లాడుతూ..వైఎస్సార్ 5ఏళ్ల 3నెలల పరిపాలనా స్వర్ణయుగమని అభివర్ణించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, సర్పంచ్ జంగా సురేష్, ఎంపీటీసీ షేక్ ఆదాంసాహెబ్, కౌన్సిలర్ షేక్ షరీఫ్, నాయకులు చాప శేషయ్య, జంగా సైదులు, పత్రా ఆనందరావు, పాలే అమ్మయ్య, కొలా రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో...

విజయపురిసౌత్: మరణం లేని మహా నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారని మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాజన్న వర్ధంతిని పురస్కరించుకుని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముఖద్వారం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరావు, పెరుమాళ్ళ వెంకట్రామయ్య, ఎస్‌కె మస్తాన్, పాల్గొన్నారు.

గురజాలలో

గురజాల: పేద ప్రజల ఆరాధ్య దేవుడు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక నగర పంచాయతిలోని జంగమహేశ్వరపురం నందు రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని శనివారం నగర పంచాయతి చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డిలు నిర్వహించారు. స్థానిక జీబీసీ కాలనీలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కర్రా ప్రగతి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో కర్రా గిరిబాబు నివాళులర్పించారు.

రెంటచింతలలో....

రెంటచింతల: రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన దివంగత ముఖ్యమంత్రి, మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇప్పటికి ఎప్పటికి ప్రజల హృదయాలల్లో కొలువై ఉంటారని జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మరెడ్డి నేతృత్వంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రధాన రహదారి వెంబడి ఉన్న వైఎస్సార్ కాంశ్య విగ్రహానికి ఆయన పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి వైఎస్సార్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తండ్రికి తగ్గ తనయుడిగా అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ అర్హులైన ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. వందలాదిమంది పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పులిహోరం పంపిణీ చేశారు. పాలువాయిలో జడ్పీ వైస్ చైర్మన్ శొంటిరెడ్డి నల్ల నర్సిరెడ్డి నేతృత్వంలో, రెంటాల గ్రామంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పశర్లపాడులో మండల పార్టీ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి నేతృత్వంలలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, పార్టీ నాయకులు పోట్ల ముత్తయ్య, మోర్తల ఉమ, ఏరువ విజయ్‌రెడ్డి, బొద్దూరి బ్రహ్మారెడ్డి, బి.సంపూర్ణమ్మ, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, కట్టమూరి శ్రీనివాసరావు, పేర్ల ముత్తయ్య, ఏరువ ప్రతాప్‌రెడ్డి, పేరం పెద సీతారామిరెడ్డి, కొక్కెండ్ల బ్రహ్మం, బొంకూరి తిరుపతిరావు, పులి ఓబుల్‌రెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏలూరి సత్యం, గానుగపెంట బ్రహ్మారెడ్డి, డేగల సంసోన్, తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్ పరిధిలో...

మాచర్ల రూరల్: వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి తాగు, సాగునీరందించిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైస్ ఎంపీపీ పోతురెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరికట్ల పున్నారెడ్డి, గోగిరెడ్డి హనిమిరెడ్డి, గాలి బాలిరెడ్డి, కొండలు, జయప్రకాష్‌రెడ్డి, లచ్చిరెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యంగ్ర గాలయ్య, మాజీ సర్పంచ్‌లు జూకూరి వెంకట్రామయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, మత్స్య కారుల అధ్యక్షులు కారె ముసలయ్య, శ్రీను, రామిరెడ్డిలున్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని కంభంపాడు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డి, రామ్మూర్తి తదితరుల ఆధ్వర్యంలో విగ్రహ నివాళులర్పించి పులిహోర పంపిణీ చేశారు.


కారెంపూడిలో..

కారెంపూడి: రైతులను అన్ని విధాలా ఆదుకున్న పాలకుడు, పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద మహానేత 14వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగర సుబ్రమణ్యం, బొమ్మిన అల్లయ్య, గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, మండల పార్టీ కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, చీతిరాల కోటేశ్వరరావు, కరాలపాటి సుబ్బారావు, మాజీ సర్పంచ్ కంపా నాగరాజు, ఎంపీటీసీలు అంతరగడ్డ ఏసోబు, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, ఆశం భాస్కరరెడ్డి, పలిశెట్టి కోటేశ్వరరావు, కొమెర పిచ్చెయ్య, జొన్నలగడ్డ శ్రీను, మర్రి శేషయ్య, చింతల శ్రీను, కిల్లా కాశి, జక్కా నరసింహారావు, బొమ్మిన హనుమయ్య, రామదేని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే మండలంలోని ప్రతి గ్రామంలో కూడా శనివారం సాయంత్రం గ్రామ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. వాడ వాడలా వైఎస్సార్ స్మరించుకుని ఆయన అందించిన ఘనమైన పాలనను గుర్తు చేసుకున్నారు.

దాచేపల్లిలలో....

దాచేపల్లి: మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా శనివారం నిర్వహించారు. దాచేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. దాచేపల్లిలోని ఇందిరాకాలనీ, రెడ్ల బజార్, ఎస్సీ కాలనీ, నడికుడి రైల్వే గేట్, నడికుడి, నారాయణపురం, కేసానుపల్లి, శ్రీనగర్, గామాలపాడు, రామాపురం, ముత్యాలంపాడులలలో నివాళులు అర్పించారు.


నడికుడి రైల్వేగేట్ వద్ద వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్న నేతలు


పార్టీ కార్యాలయంలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి చిత్రానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మాచర్లలో ర్యాలీ

మాచర్ల: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ క్యాంపు కార్యాలయం నుంచి పీఆర్కే క్యాంపు కార్యాలయం నుంచి భారీ స్థాయి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి నెహ్రూనగర్, రింగురోడ్డు వరకు జరిగింది. ఈ సందర్భంగా పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, ఆయా రాష్ట్ర డైరెక్టర్లు ఉప్పలపాటి జాని, బూదాల మరియమ్మ, కామనబోయిన కోటయ్య, పల్ల అంజిబాబు, వైస్ చైర్మన్‌లు పోలూరి నరసింహారావు, కొత్తమాసు పాండు రంగారావు, కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, మస్తాన్, సుభాని, ఎం.శ్రీనివాసరావు, శంకర్, గట్ల కోటిరెడ్డి రామిశెట్టి వెంకటేశ్వర్లు, రామాంజనేయరెడ్డి, జిల్లా నాయకులు చుండూరు రోశయ్య, కజ్జం సైదయ్య, చల్లా కాశయ్య, ఎంపీపీ బూడిద, కో ఆప్షన్ మెంబర్లు అనంతరావమ్మ, అల్లి జీవన్, యాసిన్, శ్రీను, పిల్లి కొండలు, పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మనస్సెరిగిన నేత వైఎస్సార్

పిడుగురాళ్ల: మహానేత, ప్రజామనస్సెరిగిన నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. జానపాడు రోడ్డులోని ఎమ్మెల్సీ జంగా నివాసంలో వైఎస్ వర్ధంతి సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో మంది నిరుపేదలు, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, రాజుపాలెం జెడ్పీటీసీ సునీతెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరవలేని వ్యక్తి వైఎస్సార్

పిడుగురాళ్ల: మరవలేని వ్యక్తి, ప్రజల మనస్సుల నిలిచిన వ్యక్తి, ఎప్పటికి చిరస్థాయిగా ఉండే వ్యక్తి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్ని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నివాళులర్పించి అనంతరం అంజిరెడ్డి హాస్పటల్ వద్ద ఉన్న విగ్రహానికి భారీ జగమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాశం వెంకటేశ్వరరెడ్డి (చిన్నోడు) ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, పట్టణ బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణ్యికరావు, యూత్ కన్వీనర్ మందా సుధీర్, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొట్టిముక్కల పవన్‌రెడ్డి, పాశం వెంకటేశ్వరరెడ్డి (చిన్నోడు), కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి.

ఘనంగా వైఎస్సార్ విగ్రహావిష్కరణ

దుర్గి: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ నిర్మాణానికి సహకరించిన దాత మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావును అభినందించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానుల సహకారంతో మున్ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యదర్శి మరుమాముల శ్రీనివాసశర్మ, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, ఎంపీపీ ఏసూరి సాయి శంకర్, అంబారావు, అడపాల అప్పారావు, కౌన్సిలర్ రామిశెట్టి వెంకటేశ్వర్లు, లాయర్ సిహెచ్ నాగిరెడ్డి, కసిరెడ్డి రామిరెడ్డి, సత్యం, జక్కా రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులున్నారు.